# పత్రికా ప్రకటన

తేది:16.12.2022

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యాశాఖ ఆదేశానుసారం బోర్డ్ ఫర్ కమ్యునిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ (బిసిడిఈ) సెల్ సమన్వయకర్త ఆచార్య కె.శ్యామల మరియు వర్శిటీ ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో కుప్పం బ్రహ్మకుమారీ వింగ్, చిత్తూరు జిల్లా అటవీ శాఖ సిబ్బంది సహకారంతో వర్శిటీ ఇందిరాగాంధీ ఓపెన్ ఎయిర్ స్టేడియంలో “కల్ప తరూహ్ – 50 రోజుల సామూహిక మొక్కల పెంపకం మరియు జీవనాధార కార్యక్రమం” నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ, గౌరవ అతిథిగా జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ సి.చౌతన్య కుమార్ రెడ్డి, ఐఎఫ్ఎస్., ప్రత్యేక అతిథులుగా వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా కుప్పం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.మదన మోహన్ రెడ్డిలు హాజరై ఇందిరాగాంధీ ఎయిర్ స్టేడియంలో వర్శిటీ సిబ్బంది, విద్యార్థులతో కలిసి దాదాపు 500లకు పైగా మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో **ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ** గారు మాట్లాడుతూ... ప్రస్తుత వాతావరణ పరిస్థితులపై ప్రతి ఒక్కరూ తమ బాల్యాన్ని తలచుకుంటూ అప్పట్లో ఇలా వాతావరణ మార్పులు ఉండేవి కావని చర్చించుకుంటూ ఉంటారని అన్నారు. ఇంతటి వాతావరణ మార్పులకు మానవుడు తన అవసరాలకు ప్రకృతిని చిన్నాభిన్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, తుఫాన్‌లు, బీభత్సాలకు కారణం మానవుడు చేసే తప్పులే కారణం అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చదనం మధ్య ఏర్పాటు చేయడం మన అదృష్టమని అన్నారు. కల్పతరూహ్ అనే కార్యక్రమాన్ని దేశం మొత్తం అమలు చేయడం.. దీంట్లో భాగంగా రాష్ట్రంలో సైతం ఉన్నత విద్యా శాఖ అమలు చేయడం మంచి పరిణామన్నారు.

**జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ సి.చైతన్య కుమార్ రెడ్డి, ఐఎఫ్ఎస్** గారు మాట్లాడుతూ... ప్రపంచం మొత్తం వాతావరణంలో మార్పులనేవి అత్యంత పెద్ద ప్రమాదకరమైన విషయంగా మారిందన్నారు. వాతావరణ మార్పుల వలన జూన్‌లో పడాల్సిన వర్షాలు ఆగష్టు నెలలో, డిసెంబర్‌లో తుఫాన్లు వంటివి మనం చూస్తున్నామన్నారు. కావున మనందరం మొక్కలను నాటడం, వాటిని కాపాడటం వంటివి చేస్తే పచ్చదనం పెరుగుతుందని, వీటి వలన మనకే ప్రయోజనం ఉంటుందన్నారు. కేవలం మొక్కలను నాటడమే కాకుండా మనం ప్రతిరోజూ మన జీవనవిధానంలో నీటిని వృధా చేయకుండా చూడటం, కరెంటును అవసరమైన మేరకే వాడటం వంటి చిన్నచిన్న వాటిని అలవర్చుకోవాలన్నారు. అదేవిధంగా వర్శిటీలో ప్రతి సంవత్సరం అడ్మీషన్లు పొందే వారికి ఒక మొక్కను ఇవ్వడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను అప్పగిస్తే ఇంకా మంచి ఫలితం ఉంటుందని సూచించారు. ఖాకీలు ధరించే వారందరూ పోలీసులని అందరూ అనుకుంటారని.. కానీ ఫారెస్టు అధికారులు సైతం ఖాకీలతోనే ఉంటారని.. వీరు రాత్రింబవళ్ళు అడవుల్లో చెట్లను, వన్యప్రాణాలను కాపాడుతూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఉంటారని అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం దేశంలోనే స్వచ్ఛ

క్యాంపస్‌లో 9వ స్థానంలో ఉందని.. అయితే మొదటి స్థానంలో నిలిచేందుకు ఇక్కడ అవకాశాలు ఎక్కువగా ఉందని.. అందుకు సంబంధించి ఎలాంటి సహాయ సహకారాలకైనా తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

**వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ** గారు మాట్లాడుతూ... ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని వర్శిటీలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రకృతికి ఎంత దగ్గరగా ఉంటే అంత సంతోషంగా, ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగం ఎంసిఎ విద్యార్థుల ఆధ్వర్యంలో గత ఐదేళ్ళ క్రితమే ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు పూనుకున్నామని అయితే అనివార్య కారణాల వల్ల వీలు కాలేదని అన్నారు. జిల్లా ఫారెస్టు అధికారి సి.చైతన్య కుమార్ రెడ్డి గారు మొక్కలు ఇచ్చేందుకు సహాయ సహకారాలు అందిస్తే మరలా ఆ కార్యక్రమాన్ని పున:ప్రారంభించేందు ప్రయత్నిస్తామన్నారు. ఇందుకు స్పందించిన ఆయన తమ సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

**రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి** గారు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ తమ పిల్లలు, కుటుంబాల భవిష్యత్తుకు ఏదో చేయాలని సంపాదించడానికి తపన పడుతుంటారని.. అవి తమ కుటుంబానికి మాత్రమే సంబంధించినవి.. అయితే ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమం భావితరాలకు మనం ఏం అందిస్తున్నామనడానికి గొప్ప పునాది వంటిదని అన్నారు. కేవలం ఒక వ్యక్తి ఒక మొక్కను నాటి సంరక్షించేందుకు బాధ్యత మాత్రం తీసుకోమంటున్నారని.. అది తేలికని అనిపించినా దాని ప్రయోజనం భావితరాలకు అందిస్తున్నామన్న ఆలోచన దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ప్రస్తుతం ఎయిర్ పొల్యూషన్ దేశం మొత్తం విస్తరిస్తోందన్నారు. వాతావరణ మార్పులు చాలా చోటుచేసుకుంటున్నాయని.. ప్రస్తుతం మనం నాటే ప్రతి ఒక మొక్క భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు విశ్వవిద్యాలయం ఎలాంటి సహాయ సహకారాలకైనా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు.

అనంతరం బ్రహ్మకుమారీస్ దిలీప్ బ్రదర్ వారు కల్ప్ తరూహ్ కార్యక్రమం, కల్ప్ తరూహ్ యాప్ గురించి విశదీకరించారు. అదేవిధంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన జిల్లా ఫారెస్టు అధికారి సి.చైతన్య కుమార్ రెడ్డి గారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఆర్.యశోద, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వర్శిటీ బిసిడిఈ సెల్ ఆఫీసర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam-517426, A.P.
APSCHE - BOARD FOR COMMUNITY DEVELOPMENT through EDUCATION (BCDE)
GOVERNMENT OF ANDHRA PRADESH &
Brahmakumari wing , Kuppam
organize
KalpTaruh -50 day Mass Plantation & Sustenance Programme
from 16th to 21st December, 2022
Chief Guest
Special Guest






GOVERNMENT OF ANDHRA PRADESH


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam-517426, A.P.
APSCHE - BOARD FOR COMMUNITY DEVELOPMENT through EDUCATION (BCDE)
GOVERNMENT OF ANDHRA PRADESH &
Brahmakumari wing , Kuppam
organize
50 day Mass Plantation & Sustenance Programme
from 16th to 21st December, 2022
Chief Guest
Special Guest


Kuppam


Dravidian


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam-517426
GOVERNMENT OF ANDHRA PRADESH
FOREST DEPARTMENT




University, Kuppam
SERVICE SCHEME
DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam-517426, A.P.
FOREST DEPARTMENT